# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**మెదక్ నవభూమి(ప్రతినిధి :** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గౌడ్ అన్నారు. సోమవారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతిని పురస్కరించుకుని పసుపు లేరు వద్ద గల శ్రీ మాత రేణుక ఎల్లమ్మ ఆలయంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గౌడ్,మెదక్ గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్, ఆలయ చైర్మన్ విద్యాదర్ గౌడ్ లు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత చరిత్ర పోరాటపటిమా నాయకత్వ లక్షణాలు నేటి యువతరానికి అవగతం కావాలన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ పేద కుటుంబంలో పుట్టి గొప్ప నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ప్రజలను పీడిస్తున్న జమీందారుల నుంచి విముక్తికలిగించారన్నారు. మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ మంచి సమాజ నిర్మాణానికి పాటుపడాలన్నారు . తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మహనీయుల చరిత్రను నేటి సమాజానికి తెలిసేవిధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ గౌడ సంఘం బాధ్యులు కృష్ణ గౌడ్, మంగ అశోక్ గౌడ్, మదూరి యాదగిరి గౌడ్, కృష్ణ గౌడ్, కందుకూరి చంద్రశేఖర్ గౌడ్,సత్యం గౌడ్, నాగరాజు గౌడ్,కుమార్ గౌడ్, అరుణ్ గౌడ్ , తో పాటు తదితరులు ఉన్నారు.

# ఐసిడిఎస్ పథకాల లబ్దిదారులు ఇకెవైసి నమోదు చేసుకోవాలి

**దామరచర్ల పిఓ చంద్రకళ**



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 18:-** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో లబ్దిదారులు వెంటనే ఇకెవైసి (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్)తప్పనిసరిగా నెలాఖరులోగా నమోదు చేయాలని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.చంద్రకళ కోరారు. సోమవారం స్థానిక ప్రాజెక్టు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ లో అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం మండలాల్లోని 251 అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ సుమారు 8,154మంది పిల్లలు, బాలింతలు, గర్భిణీలు, కిషోర బాలికలు ఉన్నారని వారందరు ఇకెవైసి చేయించుకుంటేనే లబ్ది వస్తుందని అవగాహన కల్పించి నమోదు చేయించాలని ఆమె కోరారు. గర్భిణీలకు ముందుగా 9నెలలు ప్రసవ అనంతరం 6నెలలు లబ్ది ఉంటుందని ఆమె అన్నారు.

# సెప్టెంబర్ 1న జరిగే సిపిఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 18:** మిర్యాలగూడ జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్ ఇందిరాపార్క్ లో నిర్వహించనున్న సిపిఎస్ ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. మిర్యాలగూడ అర్బన్ శాఖ అధ్యక్షులు మునగాల రామిరెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని పిఆర్టియుటిఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల స్థాయిలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము మేనిఫెస్టోలో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినారు ఆ మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర గడిచిన ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదని పిఆర్టియుటిఎస్ ధర్నా చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు ప యాదగిరిరెడ్డి మిర్యాలగూడ అర్బన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింత మధు, అనుముల సైదిరెడ్డి ,రమేష్, ఎంఇఓ బాలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుదర్శన్రెడ్డి , రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ఫిరోజ్,మచ్చ రఘు ,కృష్ణ, నాగలత, కలమ్మ, హబీబా, జయంతి, అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో కుక్కల స్వైరవిహారం ఇబ్బందుల్లో ప్రజల ప్రాణం

**మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి**



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 18:-** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కుక్కల స్వైర విహారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బంగారిగడ్డ కైరెలి స్కూల్ వద్ద, సుష్మ హాస్పిటల్ ఆంజనేయ స్వామి గుడి నుంచి పెద్ద మస్జిద్ వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి మెయిన్ బజార్, చర్చి బజార్ నుంచి శకుంతల టాకీస్, సుందర్ నగర్, హౌసింగ్ బోర్డ్, తదితర కాలనీలలో కుక్కలు పలువురిని వెంటపడుతూ కాటేస్తున్నాయని ఆయా వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ తాజా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్ కుక్కలు వెంబడించడంతో ద్విచక్ర వాహనం నుంచి కిందపడి తలకు గాయం, చెయ్యి విరిగిన సంఘటన పాఠకులకు తెలిసిందే. కాలనీలలో వృద్ధులు చిన్నపిల్లలకు కుక్కలు కరుస్తున్నాయని ఈ విషయం మున్సిపల్ అధికారులకు తెలిపిన నేటి వరకు ఎలాంటి స్పందన కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు. కుక్కల బెడద అరికట్టాలని మున్సిపల్ అధికారులు వెంటనే చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలని నిరసనగా పెన్షన్ విద్రోహ దినంగా మహాధర్నా గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ

**నేరేడుచర్ల ఆగస్టు18 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు ఈరోజు నేరేడుచర్ల పి ఆర్ టి యు ఆఫీసు నందు మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు చేయాలని నిరసనగా పెన్షన్ విద్రోహ దినంగా మహాధర్నా గోడపత్రిక పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం పిఆర్టియు సంఘం నిరంతరం శాంతియుత పోరాటాన్ని కొనసాగిస్తూ అంతిమంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమును తీసుకురావడానికి సంఘం కృషి చేస్తున్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ జిల్లా కార్యదర్శి ఆర్ సత్యనారాయణ జె శ్రీనివాస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు బి విజయ సీనియర్ ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం జానకి రాములు బికోజి టి రామ్మూర్తి బి శ్రీనివాస్ ఆర్ గోపా వినోద్ జి నగేష్ మొదలగువారు పాల్గొన్నారు




# బడుగుల రాజు - వెలుగులోకి రాని తెలంగాణ యోధుడు



**జన్నారం, నవభూమి:-**తెలంగాణ చరిత్రలో రాజవంశానికి చెందకపోయినా, ప్రజల కోసం రాజ్యాన్ని నిర్మించుకున్న అరుదైన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మొగల్ సామ్రాజ్యం, జమీందార్ల దోపిడీ, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా ఆయన 17వ శతాబ్దంలో కత్తి పట్టారు. 1650 ఆగస్టు 18న ఖిలాషాపూర్‌లో జన్మించిన పాపన్న, చిన్నతనంలో తండ్రిని కోల్పోయి తల్లి సర్వమ్మతో పెరిగాడు. అన్యాయాన్ని ప్రత్యక్షంగా చూసిన ఆయన, సామాన్యుల మధ్య తిరుగుబాటు జ్వాలలు రగిలించారు.జమిందార్లు దోచుకున్న ధనాన్ని ప్రజలకు పంచిపెడుతూ, ఖిలాషాపూర్‌లో దుర్గాన్ని కట్టించి తన పాలన ఆరంభించారు. ఒక దశలో గోల్కొండ కోటను కూడా ఏలిన పాపన్న, సామాన్యుడైనా "పేదోళ్ల రాజు"గా నిలిచారు. ఆయన పాలనలో కులమత భేదాలు లేవుబీ సమానత్వం, న్యాయం మాత్రమే ఉన్నవి.అన్యాయాన్ని ఎదురించి ప్రజా రాజ్యాన్ని నెలకొల్పిన సర్దార్ పాపన్నకు తగిన గుర్తింపు ఇప్పటికీ రాలేదనేది వాస్తవం. లండన్ మ్యూజియంలో విగ్రహం నిలిచినా, మన దేశంలో ఆయనకు స్మారక స్థలాలు లేకపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన వర్ధంతి జయంతులను అధికారం గా నిర్వహించినప్పటికీ ట్యా%శీ%క్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు , జిల్లాకు ఆయన పేరు పెడతానన్నా హామీలు అమలు కాలేదు. ఆయన చరిత్ర పాఠ్యాంశాల్లో చోటు పొందాలి.నేడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా, మనం ఆయన స్ఫూర్తిని స్మరించుకోవాలి.



సమానత్వం, ధైర్యం, న్యాయం - ఇవే ఆయన చూపిన మార్గాలు. ఆ మార్గంలో నడవడమే పాపన్నకు నిజమైన నివాళి.లిట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహన్ని ఏర్పాటు చేయాలి...బాలసాని శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి:బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కే విదంగా చివరి వరకు కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతం లో ప్రకటించింది. పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ను నేటి తరాంకు తెలిసే విదంగా పాఠ్యంశ లో చేర్చాలి. ఆయన జన్మించిన జనగామ జిల్లా కు పాపన్న గౌడ్ జిల్లా గా నామకరణ చేయాలి

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**చిన్నంబావి ఆగస్టు 18 నవభూమి:**చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ఎస్సీ హాస్టల్ రవీందర్ రెడ్డి వార్డెన్ ఆధ్వర్యంలో గౌడ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని రవీందర్ రెడ్డి కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి, సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ 1897 జనవరి 23 న ఒడిశాలోని కటక్‌లో జన్మించారని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే బ్రిటిష్ వారిని తరిమికొట్టగలమని విశ్వసించిన ఆయన చివరి వరకూ అదే మార్గంలో నడిచారని చెప్పారు. గాంధీజీతో విభేదించినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం కోసం భారత జాతీయ సైన్యం, ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించి, భారతీయులకు నూతనోత్తేజం నింపారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడితేనే సాధ్యమని ఆయన నమ్మకం అన్నారు. 1945 ఆగస్టులో తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారనే వాదనలున్నప్పటికీ, కొందరు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారని చెబుతున్నారని పేర్కొన్నారు. అన్యాయం, అక్రమంపై రాజీపడకపోవడమే ఆయన గొప్పతనం అని రవీందర్ రెడ్డి తెలిపారు. సర్దార్ పాపన్న గౌడ్ 1650 ఆగస్టు 18న జనగామ జిల్లా ఖిలాషాపూర్‌లో జన్మించారని ఆయన వివరించారు. వృత్తిరీత్యా కల్లు గీసే పాపన్న 17వ శతాబ్దంలో తెలంగాణ విప్లవ వీరుడై, బడుగు%-%బలహీన వర్గాలను ఏకతా బంధంలో కట్టిపడేసి గోల్కొండ కోటను జయించి, రాజ్యాధికారాన్ని బలహీన వర్గాలకే అప్పగించారని తెలిపారు. మొఘలులకూ, భూస్వామ్య వ్యవస్థకూ వ్యతిరేకంగా పోరాడిన ఆయనను కొందరు దోపిడీదారుడిగా, మరికొందరు పేదల రక్షకుడిగా గుర్తించారని అన్నారు. 1710లో ఆయన వీరమరణం పొందారని వివరించారు. సర్దార్ పాపన్న చేసిన త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని, ముఖ్యమంత్రి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నారని రవీందర్ రెడ్డి తెలిపారు. ఒకరు దేశ స్వాతంత్ర్యం కోసం, మరొకరు తెలంగాణ బడుగు%-%బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోవద్దని పిలుపునిచ్చారు. తరువాత సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, విద్యార్థులు, వర్కర్లు నరేష్, గోవిందు పాల్గొన్నారు.

## అసైన్డ్ 111జీవోలో

# పుట్టగొడుగుల్లా అక్రమనిర్మాణాలు

◆ జీవో 111 పరిధిలోని అక్రమ నిర్మాణాలపైఅధికారుల పర్యవేక్షణ శూన్యం◆ అధికారుల తీరుపై స్థానిక ప్రజల ఆగ్రహం

◆ పేదల గూళ్లు తప్ప.. పెద్దల భవనాలు కనిపించవా?








**చేవెళ్ల, ఆగస్టు18,నవభూమి :**111జీవోలో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిఘా కరువైందా.. అసలు తెలిసిన అధికారులు ఆపే సాహసం చేస్తారా.. పంచాయతీ అధికారి కళ్ళముందు నిర్మాణాలు జరుగుతుంటే కన్నెత్తి చూసి, నోటీసులు ఇచ్చే సాహసం చేయకపోవటం విడ్డూరం. చేవెళ్ల మండలపరిధిలోని కమ్మెట, ఎనికేపల్లి గ్రామాలు 111 జీవో పరిధిలో ఉండడంతో నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వడం కుదరదని తెలిసి కూడా 111 జీవోను ఉల్లంఘించి తన పరిధిలో 111, అసైన్ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ ఉన్నతాధికారులకు రిపోర్ట్ అందించాల్సిన పంచాయతీ అధికారులు 10 నెలలైన ఒక్క నోటీసు ఇవ్వకపోవటం గమర్హం.111 లో వెలిసిన అక్రమానిర్మాణాలను కూల్చివేయాలి:ఇప్పటికైనా హెచ్ఎండిఏ అధికారులు 111 జీవో ప్రాంతం కమ్మెట, ఎనికేపల్లి గ్రామ రెవెన్యూపరిధిలోని అక్రమ నిర్మాణాలు,ఫంక్షన్ హాల్, ఫామ్ హౌస్ లను కూల్చివేయాలని, అప్పుడే ప్రభుత్వంపై గౌరవం పెరుగుతుందని సామాన్య, మధ్య తరగతి ప్రజలు భావిస్తున్నారు. విధినిర్వహణపై అవగాహనా లోపమా, అక్రమనిర్మాణలపై చర్యలకు బయపడుతున్నారా లేక వారిచ్చే అమమ్యాలకు అలవాటు పడ్డారా అన్న సందేహం కలుగుతుంది. వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఏ ఒక్కదానిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.పెదాలపైనే అధికారుల ప్రతాపం :పేదల ఇళ్లను కూల్చి వేయడం ఎంతో సులువు.. ఎందుకంటే వాళ్ళు సామాన్యులు నిరుపేదలు, వారిది ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ వాళ్ళు తిరగలేరు. అంత సొమ్ము కూడా ఖర్చు పెట్టలేరు. అందుకే అధికారులు పేదల మీదే ప్రతాపం చూపిస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు.వాస్తవానికి జీవో 111 పరిధిలోని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చాలా వెలిశాయి. ఇంకా వస్తూనే ఉన్నాయి. వాటిని అడ్డుకోవాలని, నిర్మాణాలు జరగకుండా చూడాలని పలువురు పోరాడుతున్నా.. అధికార యంత్రాంగం అటు వైపు కన్నెత్తి కూడా చూడటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.111 జీవో పరిధిలో ఉండడంతో నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఇవ్వడం కుదరదని 111 జీవోను ఉల్లంఘించి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్ఎండిఏ అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవంగా ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులకు గ్రామ పంచాయతీ అధికారి నోటీస్ కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది.కమ్మెట, ఎనికెపల్లిలో అక్రమానిర్మణాల జోరు:రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట, మల్కాపూర్, ఉరెళ్ల, పలు గ్రామాల పరిధిలో 111జీవో పరిధిలో వెలిసిన ఫామ్ హౌస్ లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. కమ్మెట, ఎనికేపల్లి గ్రామపరిధిలోపల ఎంకెపల్లి చౌరస్తాలో పెద్ద ఎత్తున వెలిసిన అక్రమ బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు 111 జీవో, అసైన్డ్ భూముల్లో కట్టినవే ఈ అక్రమ నిర్మాణాలకు కనీసం నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేకపోటం గమనర్హం. గ్రామపంచాయతీ పరిధిలో ఫామ్ హౌస్ నిర్మాణాలు జరుగుతుంటే కనీసం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. అక్రమ నిర్మాణాలతో గ్రామపంచాయతీ ఆదాయానికి భారీగా గండిపడుతుందని గ్రామస్థులుఆరోపిస్తు న్నారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమానిర్మాణాలకు అడ్డుకట్టవేయాల్సిన పంచాయతీ అధికారులు కనీసం నోటీసులు ఇవ్వని పరిస్థితి నెలకొన్నది.అసైన్డ్ లో జీ ం4 భవన నిర్మాణాలు: చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట రెవెన్యూపరిధిలోని ఎనికేపల్లి ప్రధానచౌరస్తాలో అసైన్డ్ భూమిలో గతంలో అక్రమలేవుట్ చేసి గజాలలో ప్లాట్లు చేసి విక్రయాలు జరిపారు. చుట్టూ పది గ్రామాలకు ప్రధాన చౌరస్తా అయినా ఎనికేపల్లి చౌరస్తాలో పట్టాభూమి వెంచర్ లో ప్లాట్లు చాలా ఖరీదు కావటంతో, అసైన్డ్ భూమిలో లేఔట్ లో తక్కువ ఫ్లాట్ రావడంతో సామాన్యులతోపాటు, బడా వ్యాపారస్తులు, పలువురు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ప్లాన్ కొనుగోలు చేశారు. అసైన్డ్ భూమిలో నిర్మాణాలు చేపట్టడానికే అనుమతులు లేవంటే, జిం4 అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు. పదుల సంఖ్యలో జీం4 బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు జోరుగా వెలుస్తున్నాయి. నెలలతరబడి నిర్మాణాలు జరుగుతుంటే వాటికీ కనీసం నోటీసులు ఇవ్వకపోవటం గమనార్హం. వాటిపై సంవత్సరాలు గడిచిన అధికారులు ఏ ఒక్కదానిపై చర్యలు చేపట్టకపోవడంతో, ప్రస్తుతం పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అకాల వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి**



**వీపనగండ్ల, ఆగస్టు 19 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రజలు అకాల వర్షాలతో జాగ్రత్తగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,,, గత వారం రోజులుగా మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లినప్పుడు వర్షం కురిస్తే విద్యుత్ స్తంభాల దగ్గర, చెట్ల కింద ఉండరాదని అన్నారు. అలాగే పాత ఇళ్లల్లో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. వర్షాలతో ఇంటి పరిసర ప్రాంతాల చుట్టూ నీరు నిల్వ ఉండడంతో సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

# నిరుపేద ఒంటరి మహిళకు ఒక నెల రోజులకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు అందించిన లైన్స్ క్లబ్




**నేరేడుచర్ల ఆగస్టు18 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఈరోజు నేరేడుచర్ల మండలం రోలవారిగూడెం కు చెందిన నిరుపేద ఒంటరి మహిళ అయిన షేక్ నన్నే బి కి ఒక నెల రోజుల కు అవసరమగు నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా క్లబ్ సహకారాన్ని ఇస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ మచ్చ నరసింహ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గిరిజన హాస్టల్ చెన్నాయపాలెంలో బదిలీ చేయాలి




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 18:-** పెద్దవూర మండలంలో వున్న హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున హాస్టల్ ను గిరిజన తండాలు ఆవాసాలు ఎక్కువ ఉన్న త్రిపురారం మండలం చెన్నయ్యపాలెంలో ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ కుల సంఘాలు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథనాయక్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం మండల పరిధిలో 33 గిరిజన తండాలో ఆవాసాలున్నాయని అక్కడ గిరిజన సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేస్తే అనేకమంది విద్యార్థులు పాఠశాలలో చేరే అవకాశం ఉందన్నారు. హాస్టల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు బడి మధ్యలో మాని వేస్తున్నారన్నారు. గిరిజన విద్యార్థులకు ఉపయోగపడే హాస్టల్ను తక్షణం త్రిపురారం మండలం చెన్నయ్యపాలెం గ్రామంలో బదిలీ చేసి తక్షణం ప్రారంభించాలన్నారు. వివిధ సంఘాల నాయకులు సైదానాయక్, రమేష్ నాయక్, సైదయ్య పాల్గొన్నారు.

# ఘనంగా బహుజన వీరుడి జయంతి వేడుకలు

**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:**.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు,వివిధ సంఘాల నేతలు.తెలంగాణ పౌరుషానికి ప్రతినిధి సర్వాయి పాపన్న అంటూ కొనియాడిన : మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ.పేద ప్రజల కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శ మంటూ వెల్లడి .సామాన్య కుటుంబంలో పుట్టి..మొఘల్ చక్రవర్తులను ఓడించి గోల్కొండ కోటపై విజయ పతాకం ఎగరేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న.పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వసాన్ని ధారబోసిన మహాయోధుడు పాపన్న అని పేర్కొన్న నేతలు.సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని మాట్లాడిన లీడర్లు



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి



**నేరేడుచర్ల ఆగస్టు18 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల సామ్రాజ్యపు సైనికుల ఆగడాలకు కదుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ అని నేరేడుచర్ల తాసిల్దార్ సురిగి సైదులు గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ అలనాడు మొఘల్ సామ్రాజ్యం ఆగడాలను ఎదిరించడానికి సామాన్య మానవులను సైతం గెరిల్లా యుద్ధ నైపుణ్యం నేర్పి కేవలం 12 వేల మందితో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు ని ఎదుర్కొని గోల్కొండ ఖిల్లా పై బహుజన రాజ్య స్థాపన చేసి మొగలుల సామ్రాజ్యాన్ని విస్తరించకుండా అడ్డుకున్న విప్లవ వీరుడు అని కొనియాడారు. ఏడు నెలల పాటు గోల్కొండ ఖిల్లా ను పాలించిన విప్లవ యోధుడు అని భువనగిరి కోట తో పాటు 30 కోటలను నిర్మించి బహుజన రాజ్యాన్ని స్థాపించారు. శివాజీ సమకాలికుడు గ్రామ దేవతల ఆలయాలు నిర్మించి ఆనాటి సంస్కృతి సాంప్రదాయాలను తెలంగాణ వ్యాప్తంగా ప్రోత్సహించిన దేశభక్తుడు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని పాఠ్యపుస్తకాలలో సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నిర్వహించాలని ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ , చామకూరి వీరయ్య గౌడ్, రాపోలు నవీన్, సుందరయ్య, ఆవుల కోటిగౌడ్, బుడిగ శంకర్ నాగేంద్రబాబు బెల్లంకొండ నారాయణ దొంతగాని వెంకటేశ్వర్లు పోల గాని భరత్ గౌడ్, ఇంతియాజ్ శివ, హోటల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జారుడుబండని అభివృద్ధి పరచాలి



**జన్నారం, నవభూమి :-** జన్నారం మండలంలోని ప్రధాన వాగు నుంచి ప్రవహిస్తున్న జారుడుబండని అభివృద్ధి పరచాలని పర్యటక శాఖ ని పర్యటకులు కోరుతున్నారు చుట్టూ అడవులు పక్షుల కిలకిల రావాలు ప్రకృతి వాతావరణం ఎంతో వైవిధ్యభరితమైన టువంటి వాతావరణం లో ప్రతి వర్షాకాలంలో ప్రధాన వాగు సుమారు ఐదు మీటర్ల నుంచి కిందికి ప్రవహిస్తున్న వరద చూపరులను లను ఎంతో ఆకట్టుకుంటుంది. జారుడుబండను రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించి పర్యాటకంగా అభివృద్ధి పరచాలని ప్రజలు పర్యటకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్., తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హెూంగార్డ్ శివకుమార్‌కి అండగా..

### ఆర్థిక సహాయం అందించిన జిల్లా పోలీస్ యంత్రాంగం



**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:**ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ.జిల్లాలో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న శివకుమార్ కి జిల్లా పోలీస్ యంత్రాంగం బాసటగా నిలిచి స్వచ్ఛందంగా (55,000/- రూపాయలు) జమచేసి వారి కుటుంబా సభ్యులకు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ చేతుల మీదుగా శివకుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని,తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి,రమేష్,శివకుమార్ కుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిది :గా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి



**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎస్పీ మహేష్ బి గితే వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.లిసీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు.యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు..జిల్లాలో యూరియా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ సమయాల్లో.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు వాడిన వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అందించాలని సూచించారు.యూరియా అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల డ్రాప్ అవుట్లపై కేంద్రం చర్యలు తీసుకోవాలి



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(18):**పాఠశాల డ్రాప్ అవుట్ల నియంత్రణపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.లోక్ సభలో జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు దేశంలో పాఠశాల డ్రాప్ అవుట్ల అంశంపై దృష్టి సారించాలన్నారు. ఈసమస్యను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ పార్లమెంట్లోప్రశ్నకుకేంద్రవిద్యాశాఖ సమాధానమిచ్చారు.దేశ వ్యాప్తంగాపాఠశాలడ్రాప్అవుట్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. 2019-20నుండి 2023%-%24 వరకు ప్రాథమిక పైప్రాథమిక మాధ్యమిక స్థాయిల్లో విద్యార్థుల డ్రాపవుట్లపై యూడైస్ ప్లస్(యూడిఐఎస్ఈ ం) ద్వారా గణాంకాలు సేకరిస్తున్నట్లు మంత్రి చెప్పారు.ఈపోర్టల్‌లో రాష్ట్రాల వారీగా లింగం వర్గాల వారీగా సమాచారం ఉండటమే కాకుండా మరుగుదొడ్లు తాగునీరు విద్యుత్ కంప్యూటర్లు ఇంటర్నెట్ వంటి పాఠశాల సౌకర్యాల వివరాలు కూడా నమోదు అవుతున్నాయని వివరించారు.పరఖ్ పర్వేక్షణతో విద్యా లోపాల గుర్తింపు రాష్ట్రీయ సర్వేక్షణ 2024 కింద గతేడాది డిసెంబరులో ఎన్సిఈఆర్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 74 వేలకుపైగా పాఠశాలల్లో3వ6వ 9వ తరగతుల విద్యార్థులపై సామర్థ్య పరీక్ష నిర్వహించామని తెలిపారు. 781 జిల్లాలను కవర్ చేసిన ఈసర్వే ద్వారా విద్యార్థులో ఉన్న విద్యా లోపాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు రిపోర్ట్ కార్డులు తయారుచేసినట్టు చెప్పారు.ఆర్థిక ఇబ్బందులు ఆరోగ్య సమస్యలు పాఠ్యభారం వంటి అంశాల వల్ల డ్రాపవుట్లు ఎక్కువగా జరుగుతున్నాయని 2017%-%18 నేషనల్ సాంపిల్ సర్వేలో తేలిందని మంత్రి గుర్తు చేశారు.దీనికి పరిష్కారంగాసమగ్ర శిక్షాపథకం కింద పాఠశాలలు తరగతి గదులు వసతి గృహాలు (కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు)నిర్మాణానికి కేంద్రనిధులు అందిస్తోందన్నారు.అదనంగా విద్యార్థులకుఉచితయూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు రవాణా భత్యం నమోదు డ్రైవ్‌లు అందిస్తున్నట్టు వివరించారు.ప్రాథమిక విద్యార్థులకు ప్రధానమంత్రి పోషణ శక్తి నిర్మాణ్ పథకం కింద ప్రతిరోజూ వేడి వంట భోజనం అందిస్తున్నామని తెలిపారు.అంతే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద 9వతరగతి కొత్తగాచేరినలక్షమంది విద్యార్థులకు వార్షికంగా రూ. 12,000 చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చి12వతరగతి వరకు కొనసాగిస్తున్నట్టు చెప్పారు.ఈచర్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వాల కృషికితోడ్పడేవిధంగాఉంటాయని వెనుకబడిన బలహీన వర్గాల విద్యార్థులను పాఠశాలల్లో కొనసాగేలా చూడడమేమాప్రధాన లక్ష్యమని మంత్రి జయంత్ చౌదరి లోక్‌సభలో స్పష్టం చేశారు.

### శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో

## అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమం



**కాటారం,ఆగస్టు 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దివ్య శ్రావణ మాసం సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం ఏకాహం 24 గంటల అఖండ భగవన్నామస్మరణ కార్యక్రమం శ్రావణ బహుళ అష్టమి శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున తేదీ. 16/8/2025 శనివారం ఉదయం 9:30 కు ప్రారంభమై తేదీ 17/8/2025 ఆదివారం ఉదయం 9: 30 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇంత చక్కని మాధుర్య ప్రదమైన భక్తి కీర్తనలో ఆ భక్తాంజనేయ స్వామి వారికి భక్త బృందం స్వరాభిషేకం చేయడం జరిగింది.ఈ సత్ భగవత్ కార్యక్రమం ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి,కొట్టె జనార్ధన్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్య క్రమంలో గారెపల్లి మరియు పరిసర ప్రాంతాల భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ భగవత్ కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో భక్తాంజనేయ భజన మండలి అధ్యక్షులు గౌరోజు శ్రీనివాస్,గౌరోజు సంతోష్,పుల్లూరి నాగేశ్వర్,బొల్లం సతీష్,జంబోజు రాజు,ఇప్ప శశి పటేల్,దేవు నాయక్,కంసోజు చందు,చందా విజయభాస్కర్,తోట శ్రావణ్,చీమల మల్లయ్య, గౌరోజు రోషయ్య,మాచెర్ల మల్లేష్,ఆడ్వాల సమ్మయ్య,అడువాల నారాయణ,చిన్న సమ్మయ్య, మంత్రి ప్రభాకర్,మద్ది నితీష్,అల్లాడి చంద్రమౌళి, అక్కపాక వెంకటేష్,బొప్పారం భక్తాంజనేయ భజన బృందం, కాటారం భజన బృందం వారి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సత్ కార్యక్రమంలో పాల్గొన్న భగవత్ బంధువు లందరిపై ఆ భక్తాంజనేయ స్వామి దివ్య ఆశిస్సులు ఎళ్ళ వేళల ఉండాలని దేవాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి,కొట్టె జనార్ధన్,ఆలయ ప్రధాన అర్చకులు అవినాష్ లు ఒక ప్రకటనలో తెలియ జేసారు.ఈ సత్ కార్యక్రమంలో పాల్గొన్న గాయకులను,భజన భక్తులను ఆలయ పునర్మాణ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులందరికీ ఆలయ పునర్మాణ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నేబ్రాస్క తెలుగు సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 18, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మోడల్ స్కూల్ మహబూబాబాద్ లో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్, తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్క సంయుక్తంగా నిర్వహించాయి.పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ%ో% పేద విద్యార్థులపై స్ఫూర్తి ఫౌండేషన్ చూపుతోన్న ఔదార్యం ప్రశంసనీయం అని, ఇటువంటి సహకారం వారికి ఉత్తమ భవిష్యత్తును అందిస్తుందని పేర్కొన్నారు.స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ%ో% ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతీ ఏడాది రూ. 12,000 చొప్పున ప్రభుత్వ స్కాలర్‌షిప్ లభిస్తుందని, విద్యార్థులు దీన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలన్నారు. ఈ ప్రయోజనాన్ని అందరికీ చేరేలా చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు యాకుబ్, యుంగేందర్, సింధు వర్మ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు




**సిరిసిల్ల ఆగస్టు 18 నవభూమి బ్యూరో:**నివాళులు అర్పించిన కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మన్ కచ్చకాయల ఎల్లయ్య సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సోమవారం సుద్దాల ల లో చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పల్లి అంజయ్య, పల్లి బుచ్చి రాములు, కచ్చ కాయల మహేష్, తదితరులు పాల్గొన్నారు

## రాచరికాన్ని ఎదిరించిన ధీశాలి సర్వాయి పాపన్నగౌడ్: నరేందర్ గౌడ్

**పాపన్నపేట:నవభూమి:** రాచరిక పాలనను ఎదిరించి బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి సర్వాయి పాపన్న' అని పాపన్నపేట మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి నార్సింగ్ గ్రామంలో పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రం పాపన్నపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పాపన్న గౌడ్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న మొగలులు, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. పాపన్న సాహస వీరుడు మాత్రమే కాదని, ఎంతోమంది పేదలకు ఆశ్రయం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, నాయకులు దున్న సాయి ప్రశాంత్ గౌడ్, ప్రసాద్, మహేష్, యూసఫ్ పేట సాయి, సత్యాగౌడ్, బాలాగౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ మంగళవారం 19 ఆగస్టు,2025

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**మెదక్ ప్రతినిది నవభూమి:** బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి పురస్కరించుకొని సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో మెదక్ పట్టణంలోని పసుపులేరు ప్రధాన రహదారిపై గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.బహుజన వీరుడు పాపన్న జీవితం స్ఫూర్తి దాయకమని ఆయన స్ఫూర్తిని అందరూ కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, అకిరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్అంజనేయులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం, చంద్రశేఖర్ గౌడ్,పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, నాయకులు కిష్టయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి: చంద్రం బాబాగౌడ్



**పాపన్నపేట ఆగష్టు18:నవభూమి:** రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని పాపన్నపేట మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రం బాబాగౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గౌడ సంఘం సభ్యులు అందరూ కలిసి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి నార్సింగ్ గ్రామంలో పాపన్న గౌడ్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళు లర్పించారు. అనంతరం బాబాగౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న మొగలులు, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు. పాపన్న సాహస వీరుడు మాత్రమే కాదని, ఎంతోమంది పేదలకు ఆశ్రయం కల్పించారని కొనియాడారు.

## శిథిలావస్థకు చేరుతున్న ప్రభుత్వ పాఠశాల



**చిన్నంబావి ఆగస్టు 18 నవ భూమి:** చిన్నంబావి మండలం లోని దగడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ తరగతి గదుల పరిస్థితి అద్వానంగా ఉన్నది విద్యార్థులు కూర్చోవడానికి కూడ క్లాస్ రూమ్స్ సరిగా లేవు తరగతి గదిలో అన్నీ కూడా పెచ్చులుడి కారుతున్నాయి బెంచ్ ల మీద బెంచీల కింద నీరు క్లాస్ రూమ్లన్నీ కూడా చిత్తడి చిత్తడిగా ఉన్నాయి ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పక్కా గదులు పూర్తి కావడం లేదు గత మూడు సంవత్సరాల నుంచి ఇట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగినది దగడపల్లి పాఠశాలకు మన ఊరు మన బడి పథకం కింద 96 లక్షల రూపాయల టెండర్ వర్క్ వచ్చి ఉన్నది ఇట్టి నిర్మాణము ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదు స్టార్ట్ చేసి మధ్యలోనే వదిలివేయడం జరిగినది వర్షాలు ఎక్కువగా పడినప్పుడు పాఠశాలకు సెలవు ఇచ్చి విద్యార్థుల ప్రాణాలను కాపాడ వలసి వస్తుంది కాబట్టి జిల్లా మంత్రి తమ సొంత మండలంలో పాఠశాల ఇంత దినస్థితిలో ఉంది కాబట్టి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాలని పాఠశాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించాలని కోరుతున్న గ్రామ ప్రజలు, విద్యార్థులు.

## యూరియా బస్తా దొరకదు రైతుల తిప్పలు తీరవు!



**చేగుంట ఆగస్టు 19 నవభూమి:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లో భారీ వర్షాలు కురుస్తున్న రైతుల గోస తప్పడం లేదు యూరియా కోసం రైతులు కిలోమీటర్ వరకు బార్లు తీరిన యూరియా దొరకపోవడంతో యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు వర్షాలు పడక ఇన్ని రోజులు ఇబ్బంది పడ్డ రైతులు సకాలంలో వర్షాలు కురుస్తున్న యూరియా ఎరువు బస్తాలు దొరకకపోవడంతో అనేక ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి చేగుంట మండలానికి సరిపడ్డ యూరియా అందించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సర్వ చూపాలని తెలిపారు

## పేద మధ్యతరగతి పాఠశాల వివేకానంద ఏఆర్ఎస్ ఇంగ్లీష్ మీడియం

### ఆహ్లాదకరమైన వాతావరణం,అతి తక్కువ ఫీజు, విశిష్టమైన బోధన సిబ్బంది, ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధన, దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు

**జన్నారం,నవభూమి :-** అతివేగంగా మారుతున్న ప్రపంచంలో విద్యాపరంగా మంచి చదువును తమ పిల్లలకు అందించాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆలోచిస్తారు. ఆర్థిక పరిస్థితి బట్టి చదివించాలన్న స్థాయికి మించి కష్టపడి చదివించాల్సిన పరిస్థితి నెలకొంది.అందరి కష్టాలను దృష్టిలో ఉంచుకొని పేద మధ్యతరగతి వారికి అందుబాటు లో వారి పిల్లలకు మంచి చదువుతో పాటు అతి తక్కువ ఫీజులో మంచి క్రమశిక్షణ చదువు నేర్పుతున్నారు.మండల కేంద్రంలోని వివేకనంద ఏఆర్ఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం వారు. ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రతి విద్యార్థి పై నిరంతర పర్యవేక్షణ, విశిష్టమైన బోధన సిబ్బంది. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధనతో పాటు చదువు, క్రమశిక్షణ, సంస్కారం నేర్పుతు పేద మధ్య తరగతి వర్గాల వారిలో సూపర్ పాఠశాల గా పేరు సంపాదించుకుంటుంది.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 18:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వని రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని,సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన మహానుభావుడు.సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, స్వదేశీ పరిపాలన కోసం పోరాడిన వీరుడు. ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం తరతరాలకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ప్రజలు గర్వపడే యోధుడు పాపన్న గౌడ్ అని అన్నారు.జయంతి సందర్భంగా గౌడ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనను స్మరించారు.అనంతరం కార్యక్రమంలో పాపన్న గౌడ్ జీవిత విశేషాలను,



ఆయన పోరాట గాథలను వివరిస్తూ సభ నిర్వహించారు.ప్రజల్లో ఆయన ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, వాటిని కొనసాగించడం మనందరి బాధ్యత అని నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,గౌడ కులస్తులు,మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:** బహుజన పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలు కొనసాగించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా కలెక్టర్ విచ్చేసి బిసి.అధికారులు, కుల సంఘాలు ఇతర కుల సంఘ నాయకులతో కలిసి సర్దార్ పాపన్న చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జనగామ జిల్లా కవులు కళాకారులకు నిలయమని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర రచించి భావితరాలకు పుస్తక రూపంలో అందించాలన్నారు.అణగారిన వర్గాల శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన మహానీయుడని కొనియాడారు. చైతన్యానికి స్ఫూర్తి నిచ్చిన పోరాట యోధుని గాధలు ప్రతి ఒక్కరికి తెలుపాలన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సంఘాలన్నీ ఒక్క తాటిపై నిలిచి ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో భాగంగా గౌడ లబ్ధిదారులకు కాటమయ్య కిట్లనుఅందిస్తున్నా%శీ% అని సామాజికబాధ్యతగాగుర్తించి దాతలు ముందుకురావాలన్నారు.జనగామ పట్టణ ముఖద్వారమైన హైదరాబాద్ రోడ్లో సర్దార్ సర్వాయి పాపన్నతోపాటుబడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ పోరాట యోధుల చరిత్ర తెలిసేలా చర్యలుతీసుకోవాల్సిన అవసరముందన్నారు.ఈకార్య క్రమంలో





బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత,బిసికులసంఘప్రతినిధులు ఇతర కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(18)** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలను తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామకృష్ణ రావు,వ్యవసాయ కార్యదర్శి రఘునందన్రావులతోయూరియా ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారామంత్రిసమీక్షించారు.ఈవీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి డీసీపీ రాజమహేంద్ర నాయక్ జిల్లా వ్యవసాయ అధికారిణి అంబికా సోనితో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈవీసీలో మంత్రి మాట్లాడుతూ,మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం జూలై ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడంవల్ల రాష్ట్రంలో వరి పత్తి మిర్చి పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడంలో మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందన్నారు.చైనా,జర్మనీ, ఇరాన్,యుమాన్ పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2లక్షలమెట్రిక్ టన్నుల స్టాక్తో రైతులకు ఇప్పటివరకు కొంత మేర సరఫరాచేసామన్నారు.రుణమాఫీరైతు భరోసా సన్న వడ్లకు బోనస్ ఉచిత కరెంట్ రైతుబీమా ధాన్యం కొనుగోలు అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు లక్షా13 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.యూరియా కోసం రైతులు గంటలసమయం లైన్లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారనిమంత్రితెలిపారు. రాబోయే 45రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని ఎక్కడ అవసరముంటే అక్కడికి యూరియా తరలించాలన్నారు.ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అది సక్రమంగావిక్రయంజరగాలన్నారు. ప్రస్తుతమున్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని అవసరంమేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు.యూరియా సరఫరాపై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒకవైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని రామగుండం ఆర్ఎఫ్సిఎల్ ప్లాంట్లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందన్నారు.కేంద్రప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో3లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ కూడా గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామన్నారు.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటి కప్పుడుసంప్రదింపులుజరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందన్నారు.యూరియా ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.మండలాల వారీగా సాగు ఎంత అవుతుందో ఎరువులలభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు.ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేట్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నటువంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియ జేస్తామన్నారు. ప్రస్తుతం అందు బాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువులడీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్ రెగ్యులర్గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా అని పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు యూరియా లభ్యత సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశంస్పష్టంగాతెలియ జేయాలని అన్నారు. ఆదిలాబాద్ సూర్యాపేట నిజామాబాద్ నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలన్నారు. మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలన్నారు.ఈవీసీలో పంచాయతీ రాజ్ మార్కెటింగ్, ఉద్యనవన తదితర శాఖల అధికారులు, ఏడీఏ,ఎంఈఓలు పాల్గొన్నారు








## గాంధీ భవన్ మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న శ్రీజ్యోతి భీమ్ భరత్





**చేవెళ్ల, ఆగస్టు18,నవభూమి:** తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి గా కమలాక్షి రాజన్న గాంధీ భవన్ కి వచ్చిన సందర్భంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి టీ పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర అన్ని జిల్లాల అధ్యక్షులతో పాటుగా, రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని కోరారు.అనంతరం జిల్లా మహిళ సమాఖ్య కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దాని కోసం అందరు శాయశక్తుల కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు.ఆగస్టు 20 న రాహుల్ గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని జ్యోతి భీంభరత్ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు సోమశిల - శ్రీశైలం లాంచీ ప్రయాణం వర్షాల నేపధ్యంలో నేడు వాయిదా





**వీపనగండ్ల ఆగస్టు 19 నవభూమి:** నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం నేడు లాంచి ప్రారంభం నేపధ్యంలో రాష్ట్రంలో భారీ వర్షాల నేపధ్యంలో శ్రీశైలం డ్యాం 10 గేట్లు ఓపెన్ చేయడం జరిగింది.తిరుగు ప్రయాణంలో వరద ప్రవాహం ఎక్కువ ఉండటంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు అనే ఉద్దేశంతో నేడు ప్రారంభం చేయబోయే సోమశిల – శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని వాయిదా వేయడం జరుగుతుంది. మరల వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే శనివారం రోజున 23న తిరిగి సోమశిల –శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువస్తాం. జిల్లా పర్యటక అధికారి కల్వరాల నరసింహ అన్నారు.

## గృహ నిర్మాణ జిల్లా అధికారులకు ఉత్తమ ప్రశంసా పత్రాలు, అవార్డులు

### జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడి,మాత్రునాయక్





**జనగామ నవభూమి ప్రతినిధి:** గృహ నిర్మాణ జిల్లా అధికారులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు, బీర్ల.ఐలయ్య,జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలఅవార్డులను స్వీకరించడం జరిగినదని పీడీ, మాతృనాయక్ తెలిపారు.ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ, గృహనిర్మాణ అధికారుల కృషిని ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డులను అందజేయడం ఎంతో సంతోషంగాఉన్నదని తనతో పాటు డీఈ చంద్రశేఖర్,ఏఈలు ప్రీతి,రోహిత్,అఖిలలకు అవార్డులు రావడం వారిని కూడా ప్రత్యేకంగా అభిందిస్తున్నానని కొనియాడారు.ప్రభుత్వ విప్ బీర్ల.ఐలయ్య, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా మన్నారు.

